www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
ఆదివారం
04 మే 2025

## విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



ఉగ్ర మద్దతుదారులనూ
## అంతం చేస్తాం
ప్రధాని నరేంద్ర మోదీ
- అంగోలా–భారత్ ద్వైపాక్షిక చర్చలు
- ఇరు దేశాల నడుమ 40 ఏళ్ల అనుబంధం

2లో



## కేంద్రానికి పహల్గామ్ నివేదిక?


న్యూ ఢిల్లీ: ఎన్ఐఏ చీఫ్ సదానంద్ దాతే పహల్గామ్ దాడిపై పూర్తి దర్యాప్తు నివేదికను కేంద్ర హోంశాఖ కు సమర్పించనున్నారు. శనివారం రాత్రి ఆయన శ్రీనగర్ నుంచి తిరిగి ఢిల్లీకి రానున్నారు. శనివారం రాత్రి లేదా ఆదివారం ఉదయం గానీ కేంద్ర హోంశాఖకు నివేదిక స మర్పించనున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే ఎన్ఐఏ జమ్మూ కశ్మీర్ వ్యాప్తంగా 100 చోట్ల ఆకస్మిక దాడులు చేయగా.. 3000మంది అనుమానితులను అదుపులోకి తీసుకు న్నది. 90 మంది ఉగ్రవాదులు, సహాయకులపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేసింది. నిందితులతోపాటు బాధిత కుటుంబాల వాంగ్మూలాలను కూడా ఎన్ఐఏ నమోదు చేసింది. రెండురోజులపాటు బైసరన్ వ్యాలీ ని సందర్శించి సదానంద్ దాతే పలు ప్రాంతాలను పరిశీలించారు. దాడులను పూర్తి త్రీడీ మ్యాపింగ్ చేయాలని నిర్ణయిం చారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో భద్రతా పరిస్థితి సమీక్షపై కూడా పలు వివరాలను సేకరించారు. నిఘా వ్యవస్థ, సరిహద్దుల్లో భద్రత, స్థానిక పోలీసు యంత్రాంగం ఇలా అన్ని వర్గాలతోనూ ఎన్ ఐఏ సంప్రదింపులు జరిపింది. వారి వాంగ్మూలాలను సేకరించింది. జమ్మూకశ్మీర్ లో నిషేధిత సంస్థలపై పెద్ద ఎత్తున దాడులు చేసింది.

## తెలంగాణకు మరిన్ని సొబగులు
2025 మే 5న, ₹5,416 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన



రవాణా మెరుగుపరచడానికి, ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించడానికి
406 కి.మీ. మేర కొత్త హైవే & రోడ్ల నిర్మాణం
ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి సారథ్యంలో తెలంగాణలో
జాతీయ రహదారుల విప్లవం
2,500 కి.మీ. మేర రహదారులు నిర్మించేందుకు కాంగ్రెస్ కు 60 ఏళ్లు పట్టింది
మోదీ నాయకత్వంలో కేవలం 10 ఏళ్లలో 2,500 కి.మీ. మేర రహదారుల నిర్మాణం జరగగా మరో 2,500 కి.మీ. మేర నిర్మాణంలో ఉన్నాయి

### అంబర్‌పేట్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం
హైదరాబాద్ | ప్రాజెక్ట్ వ్యయం: ₹415 కోట్లు | పొడవు: 1.47 కి.మీ. | హైవే: NH-202







అంకితం చేయనున్న వారు
శ్రీ నితిన్ గడ్కరీ
కేంద్ర రోడ్డు రవాణా, హైవే శాఖ మంత్రి
శ్రీ జి.కిషన్ రెడ్డి
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి


'ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నేతృత్వంలో బలమైన, సమృద్ధమైన తెలంగాణను నిర్మిస్తున్నాం'
– శ్రీ జి.కిషన్ రెడ్డి



## నవదుర్గ ఆలయ అభివృద్ధికి నిధులు

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**కలంజ్యోతి, జగిత్యాల:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయా అభివృద్ధి పనులకు రూ.1 కోటి నిధుల మంజూరు పత్రాన్ని నవదుర్గ సేవా సమితి ట్రస్ట్ సభ్యులకు హైదరాబాద్ లో నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత, జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత ఆలయ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జగిత్యాల అభివృద్ధి కోసం అనేక నిధులను మంజూరు చేశామన్నారు. అనంతరం సేవా సమితి ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్సీ కవిత కు అమ్మవారి చిత్రపటం అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్, అంగారి నాగరాజు, బుస ఉమాపతి, అనుమల్ల వాసు, అంగారి విజయ్ కుమార్, సిరపురపు జితేందర్, గుండేటి వెంకట రమణ, అనుమల్ల చంద్రం పాల్గొన్నారు.



## ఖైదీలకు న్యాయ సహాయం

**కలంజ్యోతి, జగిత్యాల:** ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు న్యాయ సేవా అధికారిక సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని ఆ సంస్థ సెక్రటరీ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్పెషల్ సబ్ జైలు సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు జైలులో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జైలు జీవితం ఒక గుణపాఠంలా మారాలని తిరిగి నేరాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా స్థోమత లేని ముద్దయిలకు ప్రభుత్వం తరుపున ఉచిత న్యాయసహాయం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కే.చంద్రమోహన్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పి.సతీష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. విజయ్ కృష్ణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, సిహెచ్. అనురాధ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్,జైలర్ మొగిలేష్, వెంకన్న పాల్గొన్నారు.



## బుద్ధ పూర్ణిమ మహోత్సవ కరపత్రం విడుదల

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద ప్రజా సంఘం ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ మహోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ నెల 12న మెట్ పల్లిలో బుద్ధిష్ట్ ఇంటర్నేషనల్ నెట్ వర్క్ నిర్వహిస్తున్న ఈ మహోత్సవానికి ప్రజాస్వామ్య, అంబేద్కర్ వాదులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మ్యాక లక్ష్మణ్, శనిగారపు తిరుపతి, నివాస్, నవయాన బుద్ధిష్ట్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉగ్ర మద్దతుదారులనూ అంతం చేస్తాం

### ప్రధాని నరేంద్ర మోదీ

- అంగోలా– భారత్ ద్వైపాక్షిక చర్చలు
- ఇరు దేశాల నడుమ 40 ఏళ్ల అనుబంధం



**కలంజ్యోతి, న్యూఢిల్లీ :** ఉగ్రవాదులనే కాదు వారి మద్దతుదారులనూ కూకటి వేళ్లతో సహా నిర్మూలిస్తామని అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని అభిప్రాయపడ్డారు. శనివారం న్యూ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ లో అంగోలా అధ్యక్షుడు జోవో మాన్యుయెల్ లౌరెంకోతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదం అణచివేతకు నిర్ణయాత్మక చర్యలను తీసుకుంటామని అన్నారు. ఉగ్రదాడిని ఖండించిన అంగోలాకు కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదం, వారికి మద్ధతిచ్చేవారిపై నిర్ణయాత్మక చర్యలు తీసుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో అంగోలా మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. జీ-20 భారత్ అధ్యక్షతన ఆఫ్రికన్ యూనియన్ దేశాలు సభ్యత్వం పొందడం గర్వకారణమన్నారు. వలస పాలనకు వ్యతిరేకంగా ఆఫ్రికన్ దేశాలు ఐక్యంగా తమ స్వరాన్ని వినిపించాయని చెప్పారు. గ్లోబల్ సౌత్ ఆసక్తులు, ఆశలు, అంచనాలు, ఆకాంక్షలను అందుకునే విధంగా ఇరు దేశాలు పని చేస్తాయని చెప్పారు.

**భారత్–అంగోలా సంబంధాల్లో కొత్త దిశ**

38 ఏళ్ల తరువాత అంగోలా అధ్యక్షుడు లౌరెంకో ప్రతినిధి బృందం భారత్ సందర్శనకు రావడంతో హృదయపూర్వకంగా స్వాగతించారు. భారత్ -అంగోలా సంబంధాలకు ఈ పర్యటన కొత్త దిశను, వేగాన్ని సూచిస్తుందన్నారు. భారత్ -ఆఫ్రికా భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందన్నారు. భారత్ -అంగోలా దౌత్యసంబంధాల 40వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకున్నామని చెప్పారు. ఇరుదేశాల సంబంధాలు పురాతనమైనవన్నారు. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతుంటే భారత్ అండగా నిలిచిందని గుర్తు చేశారు. అంగోలా ఆధునీకరణ కోసం 200 మిలియన్ డాలర్ల రక్షణ క్రెడిట్ లైన్ ఆమోదించినట్లు ప్రధాని వివరించారు. రక్షణ, భర్తీ, సరఫరాలపై కూడా చర్చలు సఫలమయ్యాయని చెప్పారు. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, అంతరిక్ష సాంకేతికత, సామర్థ్య నిర్మాణ రంగాలలో అంగోలాతో మా సామర్థ్యాలను పంచుకుంటామని, ఆరోగ్యం, వజ్రాల ప్రాసెసింగ్, ఎరువులు, ముఖ్యమైన ఖనిజాల రంగాలలో కూడా భారత్ -అంగోలా సహకారాన్ని బలోపేతం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ వివరించారు.

## జిల్లా వ్యాప్తంగా నాకాబంది



**కలంజ్యోతి, నిర్మల్:** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శనివారం సాయంత్రం ఏక కాలంలో నాకాబందీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వాహన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు పట్టుకున్నారు. ఇటీవలే కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్లలో అసాంఘీక కార్యకలాపాలను అరికట్టడానికి తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం, మితిమీరిన వేగం కారణాలని భావిస్తున్నారు. ఇన్సూరెన్స్ లేని వాహనాల వల్ల జరిగే ప్రమాదాలలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందని అంశాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. అన్ని లాడ్జ్ లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశానికి నోటిఫికేషన్

**కలంజ్యోతి, మల్యాల :** తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ మండలంలోని నూకపల్లిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. http://183.82.97.97/mstg/IstYearAdmin/Create ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేపటి లోగా దరఖాస్తు పూర్తి చేసుకోవాలని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ఉంచుతామన్నారు. సర్టిఫికెట్ల ధృవీకరణ, ప్రవేశ ప్రక్రియ 27 నుంచి 31 మధ్య నిర్వహించనున్నట్టు వెల్లడించారు. గ్రూపులో (ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ) 40 సీట్లు ఉన్నట్టు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, ఎప్ సెట్ , నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం,అప్పరిల్ బ్యూటీ, వెల్‌నెస్‌లో వృత్తి పరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# సన్నబియ్యం పథకానికి అత్యంత ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్లతో మంత్రి పొన్నం సమీక్ష




- కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలో సర్వే
- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు
- గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలి
- హైదరాబాద్ జిల్లాలో రెండు రోజుల్లోనే 30 శాతం పంపిణీ

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకం అమలులో అధికారులెవరూ ఎక్కడా రాజీపడొద్దని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ సన్నబియ్యం పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. శనివారం హైదరాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, అమలు తీరుపై పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అమలు చేసిన సన్న బియ్యం పథకం దేశ చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. హైదరాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున సన్న బియ్యం కార్యక్రమం అందించలేకపోయామని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 653 రేషన్ షాపులు ఉన్నాయన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జిల్లాలోని 14,500 మెట్రిక్ టన్నులకు పైగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందనీ వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియలో జీహెచ్ఎంసీ నుండి సిబ్బంది సహకారం పౌర సరఫరాల శాఖకు అందిస్తామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం పేదలకు వరమని చెప్పారు. అన్ని రేషన్ షాపులలో సన్న బియ్యం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 653 రేషన్ షాపుల్లో 6.39లక్షల మంది రేషన్ కార్డు దారులున్నారన్నారు. ఇప్పటివరకు 30 శాతానికిపైగా సన్న బియ్యం పంపిణీ చేశామన్నారు. అన్ని రేషన్ షాప్ లలో అధికారులు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ముకుంద రెడ్డి, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ చంద్రకాంత్, జిల్లా సివిల్ సప్లై అధికారి రమేష్, ఆర్డీవోలు రామకృష్ణ,సాయిరాం, డిటి లు, ఏఎస్ఓ లు,ఇన్స్పెక్టర్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** పేదరికంతో అనారోగ్యానికి గురయ్యే వారికి సీఎంఆర్ఎఫ్ వరం వంటిదని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. బాచుపల్లి వాసులు కమ్మరి దామోదర్ కి రూ . 21,000, మంగలి ఈశ్వరమ్మ రూ.42,500, ఒంటేరు చంద్ర శేఖర్ రెడ్డికి రూ .60,000, జ్యోతి కి రూ .60,000, బార్ల శిరీషరెడ్డికి రూ.60,000, గోమారం రాజి రెడ్డికి రూ.60,000ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడారు. అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**కలంజ్యోతి, మల్యాల:** ప్రముఖ పుణ్యక్షేత్రంకొండగట్టు ఆంజనేయస్వామివారి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొన్నది. అర్చకులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున నుంచే భక్తులు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని,మొక్కులు చెల్లించుకున్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో ఆలయానికి భక్తుల తాకిడి పెరుగుతున్నది. భక్తులకు దర్శనంలో ఇబ్బందులు లేకుండా అధికారుల పర్యవేక్షిస్తున్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి

**కలంజ్యోతి, నాగారం:** తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న హావెర్లీ బేస్డ్ టీచర్స్(హెచ్ బీటీ) రాష్ట్ర కమిటీ తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారిని కలిసి సమస్యలపై వినతి పత్రం అందించారు. రాష్ట్ర అధ్యక్షులు రెడ్డబోయిన నాగరాజు మాట్లాడుతూ.. పది సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో ఒక పీరియడ్ కి రూ.75, తర్వాత రూ.140, ప్రస్తుతంరూ.182 చొప్పున పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీకి అందిస్తున్న రూ.390లను మాకు కూడా వర్తింజేయాలని కోరారన్నారు. అడిషనల్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఆదర్శ పాఠశాల ఇంటర్ ప్రవేశాల దరఖాస్తుల ఆహ్వానం

**కలంజ్యోతి, నాగారం:** నాగారం మండల పరిధిలోని పసునూరు లోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో 20252026 విద్యా సంవత్సర ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు శనివారం ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు 40 అడ్మిషన్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల కోసంhttp://183.82.97.97/mstg/IstYearAdmin/Create వెబ్ సైట్ లో చూడొచ్చన్నారు. రేపటితో దరఖాస్తు గడువు ముగియనున్నదని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న నోటీసు బోర్డులలో పెడతామని తెలిపారు.



# అబ్బా... పిల్ల సూపర్ రా!

టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో కొంతమంది కష్టపడి పైకి వస్తుంటే మరి కొంతమంది.. తమ వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీని వెళ్తున్నారు. అయితే మరికొంతమంది సోషల్ మీడియాను నమ్ముకుని ఇండస్ట్రీలో రాణించే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిలో నటి కుషిత కల్లపు ఒకరన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక నటిగా అలాగే మోడల్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ బ్యూటీ. ప్రస్తుతం సోషల్ మీడియాలో వీడియోలు పెడుతూ.... సన్రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ కు జరిగినప్పుడు కూడా మెరుస్తూ ఉంటుంది. ఇక ఈ నేపథ్యంలోనే ఇటీవల సినిమాల్లోకి కూడా వచ్చేసింది బ్యూటీ. బాబు నెంబర్ వన్ బుల్షిట్ గాయ్, మనోహరం అలాగే నీతోనే నేను లాంటి సినిమాల్లో నటించింది. బాబు సినిమాలో కథానాయకగా కూడా ఈ బ్యూటీ మెరిసింది. 3 రోజెస్ 2 మన వెబ్ సిరీస్ లో కూడా ప్రత్యేక పాత్రలో కనిపిస్తోంది. అయితే అలాంటి ఈ బ్యూటీ తాజాగా బ్లాక్ డ్రెస్ లో మెరిసింది. స్విమ్మింగ్ చేస్తూ తన హాట్ అందాలను బయటపెట్టింది. క్యూట్ అందాలతో... యూత్ ను మైమరిపించింది కుషిత. ఈ ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజెన్స్.. అబ్బా పిల్ల సూపర్ రా అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

